విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

కలెక్టరేట్ ఉద్యోగి సాయినాథ్‌కు నివాళులు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు కలెక్టరేట్‌లో విధులు నిర్వహించు కొని తిరిగి ఇంటికి వెళుతూ ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణిం చిన కలెక్టరేట్ ఈ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ జి. సాయినాథ్ కు బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, కలెక్టరేట్ సిబ్బంది ఒక నిమిషం మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జేసి బి. లావణ్యవేణి మాట్లాడుతూ మోటారు సైకిల్ నడిపే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా సిబ్బంది జాగ్రత్త వహించాలన్నారు.సాయినాథ్ కు నివాళులు అర్పించిన వారిలో కలెక్టరేట్ ఏఓ బి. రమాదేవి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ చల్లన్నదొర, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ యండి నజీముల్లాషా, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సిబ్బంది ఉన్నారు.

ఏసీబీ సోదాలు

విశాలాంధ్ర -కైకలూరు : ఏలూరు జిల్లా కైకలూరు మండలం లోని గుమ్మళ్లపాడు గ్రామంలో కైకలూరు వైకాపా జడ్పిటిసి సభ్యురాలు కురెళ్ళ బేబీ భర్త మిల్కీ ప్రసాద్ సమీప బంధువులు రూబెన్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేసారు.ఆదాయానికి మించి ఆస్తులు వున్నాయని వచ్చిన ఫిర్యాదుతో ఏకదాటిగా సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సోదాలు విజయవాడ ఎసిబి సిఐ ఆధ్వర్యంలో చేసారు.కైకలూరు వైసిపి జడ్పిటిసి సభ్యురాలు కూరెళ్ల బేబీ సరోజని భర్త కురెళ్ళ మిల్కీ ప్రసాద్ బాబు ప్రభుత్వ శాఖలోని ఎన్టీఆర్ జిల్లా సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టుగా పనిచేస్తున్నారు. ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తులు కూడ పెట్టారన్న సమాచారంతో విజయవాడ ఏసీబీ అధికారులు విజయవాడ, ఏలూరు మండలం మాదేపల్లి కైకలూరు, మండలం గుమ్మళ్లపాడులోని మిల్కీ ప్రసాద్ బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించి ఇక్కడ ఆధారాలు ఏమి దొరకలేదని అధికారులు వెను దిరిగారు.

జగనన్న సురక్షను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: జగనన్న సురక్షను ప్రజలందరూ వినియోగించు కోవాలని రైతు విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు అన్నారు. మండలం లోని తెడ్లెం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ స్రవంతి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మధు మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్క రించేందుకు సురక్ష కార్యక్రమం దోహదపడుతుంది అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శ్రీను రాజు, ఎంపిటిసి బండి సుబ్బారావు, ఎంపిడీఓ మంగాకుమారి,వ్యవసాయ అధికారి డి. ముత్యాల రావు, పి ఆర్ ఎఇ సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌కం ట్యాక్స్ ఈ ఫైలింగ్ ఉచిత శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర -ఆగిరిపల్లి : రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆగిరిపల్లి మండల శాఖ అధ్యక్షులు అంక వెంటేశ్వరరావు అధ్యక్షతన మండల శాఖ కార్యవర్గ సమావేశం బుధవారం ఎస్‌టియు సీనియర్ నాయకులు తాడి నర సింహారావు ఇంటి వద్ద జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల ఇన్కంటాక్స్ ఈ ఫైలింగ్ ఉచిత శిబిరాన్ని సీనియర్ నాయకులు చౌటపల్లి సురేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మండలంలోని ఉపాధ్యాయులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పలు ఉపాధ్యాయ సమస్యల గురించి సంఘ అభివృద్ధి గురించి చర్చించినట్టు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంకం వెంకటేశ్వరావు, మక్కే వేణుగోపాలరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునే జిల్లా స్థాయి 5 రోజుల శిక్షణా కార్యక్రమం తోటపల్లి లోని హీల్ పాఠశాలలో రెసిడెన్షియల్ పద్ధతిలో జరుగుతుండగా స్థానిక, అనారోగ్యంతో బాధపడే ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ పద్ధతి నుండి ఉపశమనం కలిగించి డైలీ పద్ధతిన తరగతులకు హాజరయ్యేలా అవకాశం కల్పించమని కోరుట గురించి ఎస్‌టియు జిల్లా శాఖకు ప్రాతినిధ్యం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాడి నరసింహారావు, షేక్ అబ్దుల్ హక్ తాడి ప్రసాద్, కే వంశీ వశిష్ఠ ఆర్ రాజగోపాల్, ఎం. శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జంగారెడ్డిగూడెం డిఎల్పీఓ ఎండి రజావుల్లా అధికారులను ఆదేశించారు. బొర్రంపాలెం పంచాయతీలో సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నుండి పంచాయతీల్లో పన్నులు చెల్లించేందుకు నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారిశుద్ధ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల విస్తరణ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

TMB Tamilnad Mercantile Bank Ltd
Be a step ahead of life
తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
రిజిష్టరు ఆఫీసు : 57, వి.ఇ.రోడ్, తూతుకుడి-628 002
Website : www.tmb.in
తాడేపల్లిగూడెం శాఖ, ఫోన్ : 08818 - 221408, 222890

బంగారు నగల వేలం ప్రకటన

క్రమ సంఖ్య	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	లోన్ తీసుకున్న తేదీ	బంగారం బరువు గ్రా.	నెట్ బరువు గ్రాముల్లో	లోను మొత్తం	కట్టవలసిన మొత్తం
1	12470030 0113604	చెట్టిసరోజిని w/o హరీష్, 1-25-5/1, 31వ వార్డు, సంతోష్ నగర్, కడకట్ల, తాడేపల్లిగూడెం.	26/04/21	7	6.1	20,000/-	25,880/- + ఇతర ఖర్చులు
2	12470030 0114080	కుందేటి రాంబాబు S/o సోమరాజు, 6-130, జగన్నాధపురం, తాడేపల్లి గూడెం	09/08/21	21.6	19.4	67,500/-	81,455/- + ఇతర ఖర్చులు

పైన ఉదహరించిన బంగారు నగలపై అప్పులు తీసుకున్న ఖాతాదారులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం ది. 21-07-2023 (శుక్రవారం) సాయంత్రం గం. 3.30 ని॥లకు మా **తాడేపల్లిగూడెం బ్రాంచి** ఆవరణలో వేలం వేయబడును.

1. హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 2. నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకువారి పూచీ లేదు. 3. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకుగాని, వాయిదా వేయుటకుగాని, వేలం ఆపుటకు గాని, రద్దుచేయుటకుగాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 4. ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 5. అప్పు, వసూలు నోటీసులు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలము తేదీలోగా సొమ్ము చెల్లించవలెను.

తేదీ :19-07-2023 సం/-బ్రాంచి మేనేజరు : తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్

పాడి పశువుల కొనుగోలు ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం : చేయూత లబ్ధిదారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా పాడి పశువుల కొనుగోలును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబరులో పి.ప్రశాంతి చేయూత గ్రౌండింగ్, పశు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ జారీ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేయూత లబ్ధిదారులు ఉపాధి మెరుగుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులను ప్రోత్సహించి పాడి పశువులను కొనుగోలు చేయించాలని సూచించారు. పాడి పశువుల గ్రౌండింగ్ చాలా తక్కువ ఉండటంపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. మేలైన పాడి పశువులను గోకవరం, కంకిపాడు, విజయనగరం జిల్లా పెదనకలం, తదితర ప్రాంతాల నుండి కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కనీసం 500 పశువులను వెంటనే గ్రౌండ్ చేయాలని సూచించారు. చేయూత పాడి రైతులందరూ తప్పనిసరిగా అమూల్ కేంద్రాలకు పాలను అందించేలా చూడాలన్నారు. వివిధ పాడి రైతుల ద్వారా 3,140 లీటర్ల పాలను అమూల్ కేంద్రాలకు అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో ని పాడి రైతులందరకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేయుటకు వెంటనే చర్యలు తీసుకోవా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మురళీకృష్ణ, డి ఆర్ డిఎ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా కోపరేటివ్ అధికారి రవి కుమార్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఉద్యానవన శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపుదలకు అధికారులు కృషి చేయాలన్నారు. 700 హెక్టార్లు విస్తీర్ణం పెంపుదల లక్ష్యంగా ఇప్పటివరకు 400 హెక్టార్లు పూర్తయ్యిందన్నారు. లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎ.దుర్గేష్, ఎపీఎంఐపీ పిడి వీరభద్రరావు, ఉద్యానవన శాఖ అధికారి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత సాగి రామకృష్ణంరాజు

విశాలాంధ్ర -భీమవరం: సామాజిక సేవతో పాటు విద్యారంగం ప్రగతికి తన వంతు కృషి చేసిన స్వర్గీయ సాగి రామకృష్ణంరాజు నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పేర్కొన్నారు. ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, ప్రసాద్ అండ్ కో కనస్ట్రక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో సాగి రామకృష్ణంరాజు 90వ జయంతి ఉత్సవాలు బుధవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగి రామకృష్ణంరాజు విగ్రహానికి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాదరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మోషేను రాజు మాట్లాడుతూ చిన అమిరం వంటి చిన్న కుగ్రామంలో సుమారు 43 సంవత్సరాలు క్రితం ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి దేశానికి ఆదర్శవంతమైన విద్యాలయంగా దీన్ని తీర్చిదిద్దటంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాంట్రాక్టర్ గా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చేతుల మీదగా మెటల్ కింగ్ అవార్డు పొందిన సాగి రామకృష్ణంరాజు విద్య రంగానికి చేసిన సేవలు మరువరానివన్నారు. కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాదరాజు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ మాట్లాడుతూ చిన అమిరం గ్రామం తో పాటు గ్రామంలోని పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కూడా ట్రస్ట్ ద్వారా సహకార అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తది తరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలకు వివిధ రంగాలలో సేవలందించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఘనంగా సత్కరించారు. సాగి అచ్యుతరామరాజు పేరిట కళాశాలలో అత్యధిక ప్రాజెక్టులు చేపట్టిన డాక్టర్ పిఏ రామకృష్ణంరాజును సత్కరించారు. సాగి రామకృష్ణంరాజు జయంతిని పురస్కరించుకొని వికలాంగులకు ట్రై సైకిల్స్ అందించారు.

కష్టాలను భరించి ప్రేక్షకులను అలరించిన వాడే కళాకారుడు

- అదనపు ఎస్‌పి ఏవీ సుబ్బరాజు

విశాలాంధ్ర-భీమవరం టౌన్: అనేక రంగాలలో ఉన్న కళాకారులు తన కష్టాలు కడుపులో పెట్టుకొని ప్రేక్షకులను అలరించే విధంగా తనగానం, నృత్యంతోను వినసొంపు అయిన సంగీత వాయిద్యాలతో ప్రజలను నవ్విస్తూ కవ్విస్తూ ఆనందం చేసిన వాడే కళాకారుడని అదనపు ఎస్ పి ఏవి సుబ్బరాజు తెలిపారు. భీమవరం బైపాస్ లో ఉన్న తాపీ పనివారుల సంఘం భవనంలో బుధవారం భీమవరం ఆర్కెస్ట్రా కళాకారుల అసోసియేషన్ 14వ వార్షికోత్సవ వేడుకలు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సి ఆర్ మోహన్, అధ్యక్షులు గాతల చక్రవర్తి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు ఎస్‌పి ఏవి సుబ్బరాజు తో పాటు గౌరవ అధ్యక్షులు సి ఆర్ మోహన్, అధ్యక్షులు గాతల చక్రవర్తి, గవర్నింగ్ , జనరల్ బాడీ సభ్యులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్ పి ఏవి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రతి కళాకారుడు తన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు హుందాగా ప్రవర్తించాలని చట్టాన్ని గౌరవిస్తూ చట్ట వ్యతిరేక పనులు చేయరాదని తెలిపారు. భీమవరం కళాకారుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ కొంతమంది బడా బాబులు అక్రమ సంపాదన కోసం ఈవెంట్లు చేసేందుకు ఆర్కెస్ట్రా పేరుతో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు చేస్తున్నారని అందుకే ఈ సంవత్సరం నుండి తమ యూనియన్ తరఫున ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. యూనియన్ అధ్యక్షులు గాతల చక్రవర్తి మాట్లాడుతూ 2009 నుండి మొదలైన న భీమవరం కళాకారుల అసోసియేషన్ అంచలంచలుగా ఎదుగుతూ నేడు 170 మంది వరకు చేరుకుందని, మా యూనియన్ లో ఉన్న సభ్యులు చట్టాన్ని గౌరవిస్తూ చట్టానికి లోబడి ఈవెంట్లు చేస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డి. సత్యనారాయణ, ఏ రామాంజనేయులు, డి. కన్నబాబు, పి. ఆనంద్, పురుషోత్తం, రాజు, మూర్తి, బాల, రమేష్ బాబు, నాని, శ్రీనివాసరావు, ప్రసాద్, రాజు, శివరామకృష్ణ, ప్రసాద్, జనరల్ బాడీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SESSIONS JUDGE - CUM - II ADDITIONAL MSJ - CUM-II ADDITIONAL FAMILY COURT, MEDCHAL COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT.
I.A. No. 215 OF 2023
IN
O.S No: 76 OF 2022

BETWEEN:
Boddu Venkat Rao and 11 others ...Plaintiff's/Petitioners
AND
Daveed Brahma Chary and 11 others ...Defendants/Respondents

To,
Smt. Vanapally Jyothi W/o. Late V.Siva Prasad, Aged about 44 years, Occ:-House Wife. R/o.Lakshmivaripeta, Near Gunbazar, Eluru, WestGodavari District, Andhra Pradesh. ...Defendant/Respondent No.3

NOTICE

Please take notice in above said matter ie.. I.A. No. 215 OF 2023 IN O.S No: 76 OF 2022. that the Plaintiffs/Petitioners have filed the above Suit against the Respondents/ Defendants FOR DECLARATION AND CONSEQUENTIAL RELIEF and FOR CANCELLATION OF REGISTERED DOCUMENTS AND FOR PERMANENT INJUNCTION and it is posted on 07-08-2023 for your appearance. This Hon'ble Court is directed you to appear personally or through your Advocate on **07-08-2023**. if you failed to appear on that day the necessary orders will be passed in your absence.

// BY ORDER OF THE COURT //

Place: MEDCHAL
Date: 19-07-2023

COUNSEL FOR PETITIONERS/ PLAINTIFFS
HARI KRISHNA ASSOCIATES ADVOCATES
SEGACITY HEIGHTS, TILAK NAGAR, NALLAKUNTA, HYDERABAD-500044.

సారా తయారీ దారులపై దాడులు

విశాలాంధ్ర - లింగపాలెం : వేములపల్లిలో ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో చేసిన దాడిలో డి.నరసింహారావును అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి 10 లీటర్ల సారాను, సారాకు విని యోగిస్తున్న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర -భీమవరం: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ చేతివృత్తుల సంఘం జిల్లా నాయకులు ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సు అనంతపురంలో జరుగుతున్న సందర్భంగా బుధవారం భీమవరం పట్టణంలోని గునుపూడి రజకులచెరువు వద్ద కరపత్రాలు పంపిణీ చేసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా రజక వృత్తిదారులు బట్టలు ఉతుకుతూ సమాజాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు పనిచేసే చోట అగ్రవర్ణాల వారు చిన్న చూపు చూస్తున్నార న్నారు. రజక వృత్తిదారులు తమ వృత్తిని కొనసాగించడానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల దోభీ ఘాట్లను, నీటి సౌకర్యాన్ని, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దోభీ ఘాట్లు కబ్జాకు గురవకుండా ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో షేక్ చాంద్ బాషా, లక్ష్మి, వెంకటేశ్వరరావు, రామారావు, సుబ్బయ్య ,కె.శ్రీను, పరమేశ్వరావు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర -భీమవరం: న్యాయవాదులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు చట్ట సభలు ప్రత్యేక చట్టాలు చేయాలని ఐఎఎల్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. అవనిగడ్డలో న్యాయవాది శ్రీనివాసరావు పై జరిగిన దాడిని ఖండిస్తూ ఐఎఎల్ ఆధ్వర్యంలో బుధవారం డీఎన్నార్ న్యాయ కళాశాల విద్యార్థులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు జరిపిన దోషులను శిక్షించడంలో పాలకులు వైఫల్యం చెందారని ఆరోపించారు. అవనిగడ్డ ఘటనలో దోషులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటు, అసెంబ్లీలో న్యాయవాదులకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాలను రూపొందించాలని చెల్లబోయిన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఎల్ నాయకులు వీర్రాజు, చౌదరి, అశోక్, విద్యార్థులు తేజ, రవి, పూజిత, చరణ్య, అనిత,జగదీశ్వర రావు, అధ్యాపకులు చిత్రభాను, అముల్యరావు తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపంలో కాలనీవాసులు

- ధర్మాజీగూడెం తాతగారికాలనీవాసుల దుస్థితి

విశాలాంధ్ర - లింగపాలెం : మేజరు పంచాయితీ ధర్మాజీగూడెంలోని తాతగారికాలనీవాసులు మురికి కూపంలో మగ్గుతున్నారు. దాదాపు 600 మంది ప్రజలు నివసిస్తున్న ఈ కాలనీవాసులకు పూర్తి స్థాయిలో వీధి రోడ్లు, డ్రైయిన్లు లేవు. ఇళ్ళల్లో వినియోగించుకుంటున్న నీరు ఇళ్ళ మధ్యనే నిల్వ ఉంటు న్నది. ఎటువంటి సౌకర్యాలు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2002 సంవత్సరకాలంలో ప్రభుత్వం ఆరున్నర ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామంలో ఉన్న నివాస స్థలాలు లేని నిరుపేదలైన దాదాపు 200 మందికి రెండు సెంట్లు చొప్పున నివాస స్థలాలు ఇచ్చారు. అప్పట్లో అధికారుల పర్యవేక్షణ లోపించటంతో లేఅవుట్ వేయటంలో లోపాలు తలెత్తాయి. దానివల్లే ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. అప్పట్లో ఇళ్ళ స్థలాల లబ్దిదారుల ఎంపికలో లోపాలు తలెత్తాయనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక స్థలాలు పొందిన అనేక మంది వీటిని అమ్మేసుకున్నారు. ఈ స్థలాల్లో ఇప్పుడు స్థానికేతర్లు, ఉద్యోగులైన అనర్హులు నిజమైన లబ్దిదారుల నుంచి కొనుగోలు చేసుకుని నివాసం ఉంటున్నారు. కొందరైతే మూడు నుంచి నాలుగు ప్లాట్లు కొనుగోలు చేసుకుని తమ స్వాధీనంలో ఉంచుకున్నారు. ఈ కాలనీ వాసులకు దఫాల వారిగా ప్రభుత్వం ఇళ్ళను మంజూరు చేసినా నిర్మాణాలు చేసుకోలేదు. అనధికారికంగా తమ స్వాధీనంలో ఉంచుకున్న వారు మాత్రం పక్కా ఇళ్ళు నిర్మించుకున్నారు. ఇటువంటి వారు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేయటం వల్ల రోడ్లు, డ్రైయిన్లు నిర్మించటానికి ఆటంకంగా ఉంది. కాలనీలో నివసిస్తున్న ప్రజలు పగటిపూటే ఇళ్ళల్లోకి వెళ్ళటమే కష్టంగా ఉంది. రాత్రి సమయంలో అస్సలు వెళ్ళే పరిస్థితిలేదని, వర్షం వస్తే ఇంటి నుంచి కాలు బయటపెట్టటానికి అవకాశంలేదని ఆవేదన చెందుతున్నారు. కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వీరంతా అధికారులను కోరుతున్నారు.

వర్షంతో సంబరపడుతున్న రైతులు

అధ్వాన్నమైన రోడ్లు

విశాలాంధ్ర - లింగపాలెం : మెట్ట ప్రాంతమైన లింగపాలెం మండలంలో దోబూచులాడుతున్న వర్షాలు రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురవటంతో రైతన్నలు ఆనందపడుతున్నారు. వర్షాలు పడతాయో, పడవో అనుకున్న రైతన్నలు కురిసిన వర్షంతో సంబరపడుతున్నారు. మంగళ, బుధవారాలు ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. జల్లులు, చినుకులు ఏకధాటిగా పడటంతో ఖరీఫ్‌కు ప్రయోజనంగా ఉంటుందని రైతన్నలు అభిప్రాయపడుతున్నారు. బుధవారం 24 మి.మీ వర్షపాతం నమోదైంది. రెండు రోజులు కురిసిన వర్షాలతో బోరుల ఆధారంగా వరి నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. పడిన వర్షం వల్ల మండలంలోని బోరుల ఆధారంతో మూడు వేల ఎకరాలలో వరి నాట్లు వేయవచ్చని వ్యవసాయాధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాక భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటాయని పేర్కొన్నారు.

ఛిద్రంగా మారిన రోడ్లు : ఇక వర్షం జన జీవనానికి అంతరాయం కలిగించింది. మండలంలో గ్రామాల రోడ్లు అధ్వాన్నమయ్యాయి. ఏలూరు-చింతలపూడి ప్రధాన మార్గంలోని దెబ్బతిన్న పలు ప్రాంతాలలో రోడ్ల వల్ల ప్రయాణాలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. అయ్యపరాజుగూడెం, అన్నపనేనివారిగూడెం, నరసన్నపాలెం నుంచి కొత్తపల్లి వెళ్ళే రోడ్లు అధ్వాన్నంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ నివారణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా విద్యాశాఖా ధికారి శ్యాం సుందర్ పాఠ శాలల తనిఖీలో భాగంగా బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఏలూరు నగర పాలక సంస్థ కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యలో బడిమానేసిన విద్యార్థుల వివరాలను ఆరా తీశారు. బడిమానేసిన పిల్లలు ఎక్కడ ఉన్నారు, ఏ ప్రాంతానికి వెళ్లింది వివరాలను వాకబు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమీక్షిస్తూ ఎవరైతే పిల్లలు మధ్యలో బడిమానివేశారో వారి ఇంటికి నేరుగా వెళ్లి ఆయా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి పాఠశాలల్లో చేర్చేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధపెట్టి మూడు రోజుల్లో మధ్యలో బడిమానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్చడం లేదా వారు ఏ ప్రాంతానికైనా వెళ్లిఉంటే సంబంధిత వివరాలతోకూడిన నివేదికను అంద జేయాలన్నారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటే చదువు ఒక్కటే మార్గమన్న వాస్తవాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజెప్పి బడిఈడు పిల్లలు బడిలోనే ఉండేలా కృషి చేయాలని విద్యాశాఖాధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు.

తెరపైకి కొత్త నాయకుడు

దివంగత మాజీమంత్రి వసంత్ రాజకీయ వారసునిగా పవన్ కుమార్

విశాలాంధ్ర-ఉంగుటూరు: మాజీ మంత్రి దివంగత వట్టి వసంత కుమార్ కుటుంబానికి చెందిన వట్టి పవన్ కుమార్ బుధవారం రాజకీయ ప్రవేశానికి ఉంగుటూరు మండలం నుండి శ్రీకారం చుట్టారు. ఈశాన్యం దిక్కు అయిన వెల్లమిల్లి, బాదంపూడి, నాచుగుంట, నీలాద్రిపురం పంచాయతీలలో వసంత కుమార్ అనుచరులు, అభిమానులను, ముఖ్య నాయకులను కలుసుకున్నారు. ఈయన వెంట మైలవరపు గోపాలకృష్ణ, కాటి కిరణ్ కుమార్, ముత్యాల బాలాజీ, గట్టిం నాని తదితరులు ఉన్నారు. ఉంగుటూరు నియోజకవర్గానికి కొత్త నాయకుడు తెరపైకి వచ్చారు. ఆయన రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ తరఫున పోటీ చేస్తారో అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. ఉంగుటూరు మండలంలో ఈశాన్యం నుంచి వట్టి పవన్ కుమార్ రాజకీయ ప్రవేశానికి శ్రీకారం చుట్టడంతో ఆయనకు పలువురు మద్దతు తెలుపుతున్నారు. వసంత కుమార్ వారసుడు పవన్ కుమార్ రాజకీయంలో రావడానికి ఉంగుటూరు నియోజకవర్గంలో ఆదరణ కనపడుతుంది. ఆ కుటుంబానికి రాజకీయంగా మంచి పేరుంది. ఏ పార్టీ నుంచి పోటీ చేస్తాన్నది త్వరలో తెలుస్తుంది.

అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం గ్రామ సచివాల యం పరిధిలో వానచర్ల కళ్యాణ మండపంలో బుధ వారం జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లా డుతూ అర్హత ఉంటే చాలు కులం, మతం, వర్గం, రాజకీయ పార్టీ చూడకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల్ని అందిస్తోంది జగనన్న ప్రభుత్వం అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు లకు ఎమ్మెల్యే వాసు బాబు ధ్రువ పత్రాలును అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, ఏలూరు జిల్లా పంచాయతీ రాజ్ సెల్ అధ్యక్షులు పుప్పాల గోపి, కోరిపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మట్టా మురళి, గంజి రవి, తహసీల్దార్ ఏవి రమణారావు, ఎంపీడీవో ఆంజనేయులు బాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కలిదిండి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని భాస్కర రావు పేట గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం రూ.20 లక్షలు పంచాయతీ నిధులు రూ. 2 లక్షలతో గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్డు కు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన. ఉమా మహేశ్వరరావు, సర్పంచి గద్దె. ఆనంద్ కుమార్, ఎంపీటీసీ చావాకుల. పద్మ, ఏఎంసి వైస్ చైర్మన్ పాము. రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగబాబు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకం అందలేదన్న మాట రాకూడదు

విశాలాంధ్ర-ముదినేపల్లి: సంక్షేమ పథకం నాకు అందలేదన్న మాట రాకుండా చూడాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని గురజ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ మంచాల సరస్వతి ఉపసర్పంచ్ కిరణ్మయి అధ్యక్ష తన జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వ జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. గ్రామస్తులకు వివిధ ధ్రువ పత్రాలు అందజేశారు. గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీ రామ దుర్గాప్రసాద్, చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొ రేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, మండవల్లి జడ్పిటిసి ముంగర విజయనిర్మల, ఎంపీటీసీలు రాచూరి రాధ, దూసనపూడి లక్ష్మీకుమారి, వీరమల్లు కొండల రావు, మేడూరి వెంకటేశ్వరరావు, డొక్కు శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.మల్లేశ్వరి, తహసీల్దార్ కె. శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మండవల్లిలో రోడ్డు మరమ్మతులు

విశాలాంధ్ర-మండవల్లి: రోడ్లపై ఏర్పడిన గోతుల పూడ్చివేత కార్యక్రమాన్ని సర్పంచ్ మెండా ఝాన్సీ పరిశీలించారు. మండవల్లి గ్రామంలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా డ్రైనేజీల నిర్మాణం అసంపూర్తిగా వదిలివేయటంతో రహదారి బురదకయ్యగా మారి ప్రజలు, వాహనదారులు కొద్దినెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు రోడ్లపైనే తిష్టవేయటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి ఐక్యవేదిక నేతలు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా మురుగు పారుదల చర్యలతో పాటు రోడ్డుపై ఏర్పడిన గుంతల పూడ్చివేత జోరుగా సాగుతోంది. బుధవారం పనుల ప్రక్రియను సర్పంచ్‌తో పాటు వైసిపి నేత మెండా సురేష్, ఈవోపిఆర్డి ఆనంద్‌బాబు పరిశీలించారు.

బ్యాంకు లావాదేవీల సందేహాలపై సదస్సు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : బ్యాంకుల జాతీయకరణ దినోత్సవాన్ని శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కేజీఆర్ఎల్ కళాశాలలో పీజీ, డిగ్రీ, కామర్స్ విద్యార్థులతో బుధవారం సదస్సు నిర్వహించారు. బ్యాంక్ లావాదేవీలపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ చీఫ్ మేనేజర్ ఎం.పురుషోత్తం, కెనరా బ్యాంక్ మేనేజర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ 1969లో ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ బ్యాంక్‌ల ప్రైవేటీకరణను రద్దు పరిచి 15 బ్యాంక్ లను జాతీయం చేశారని, 1969 జూలై 19న ఈ వ్యవస్థ ప్రారంభించబడిందని, ప్రైవేటీకరణ నుంచి బ్యాంకులు జాతీయ బ్యాంక్ లుగా మంచి స్థానాలను సాధించుకున్నాయని అన్నారు. బ్యాంకులు జాతీయకరణ చేసిన తరువాత మారుమూల ప్రాంతాల్లో చిన్న గ్రామాలు సైతం జాతీయ బ్యాంకులు నిర్వహించబడుతున్నాయని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐ. శ్రీరామచంద్రమూర్తి, పీజీ డైరెక్టర్ డాక్టర్ తోట రామమూర్తి మాట్లాడుతూ తద్వారా లక్షలాది మంది బ్యాంకుల్లో ఉద్యోగాలు సాధించారని అన్నారు. విద్యార్థులు ఈ బ్యాంక్ వ్యవస్థపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ లు సుమారు 25 బ్రాంచ్ లున్నాయని, కోట్లాది రూపాయల ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు బ్యాంక్ ద్వారా రైతులు, చిన్న వ్యాపారులు విద్యార్థులకు కూడా అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కే సత్యనారాయణ, నాచు శ్రీవల్లి, కామర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం కోసమే ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసమే ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ కోర్సా పోసమ్మ జడ్పిటిసి మల్లం వసంతరావులు అన్నారు బుధవారం స్వర్ణ వారి గూడెం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగ కుండా ఆ గ్రామాలలోని సచివాలయాలు ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి ఈ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు ప్రజలు వద్దకే పాలన అనే విధంగా ఈ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ఇంకా ప్రభుత్వ పథకాలు అందని వారు ఉంటే గుర్తించి వారికి అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు అనంతరం సర్టిఫికెట్లను పంపిణీ చేసి మొక్కలను నాటారు కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గూడవల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కే కృష్ణ ప్రసాద్, తహసిల్దార్ జి సుందర్ సింగ్, స్వర్ణ వారి గూడెం సర్పంచ్ నుపా వెంకటేశ్వరరావు ,టీ గంగన్నగూడెం సర్పంచ్ కోర్స వెంకటలక్ష్మి, ఎంపీటీసీ ముడియం వెంకట్ లక్ష్మి ,మాజీ సర్పంచ్ కోర్స సోమరాజు, ఉద్యానవన శాఖ అధికారి ఆర్ఎన్ మణిమాల, పశు వైద్యాధికారిణి జే లక్ష్మీ ప్రసన్న, నాయకులు కొఠారి వీరరాఘవులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.14కోట్లతో పోలవరంలో సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - చాట్రాయి : జగన్ పాలనలో పోలవరం గ్రామంలో రూ. 14 కోట్లతో వివిధ సంక్షేమ పథకాలను గ్రామస్తులకు అందించడం జరిగిందని పోలవరం పిఎసిఎస్ చైర్పర్సన్ చెలికాని బాబ్జి తెలిపారు. బుధవారం పోలవరం గ్రామంలో ప్రభుత్వం నిర్వహించిన జగనన్న సురక్ష సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో 726 మంది లబ్ధిదారులకు రూ.19లక్షల 26 వేల పింఛన్లు ప్రతీ నెలా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలలో రూ.14కోట్ల వరకు పంపిణీ చేసి సామాన్యులకు ఆర్థిక భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. సాంకేతిక సమస్యల వలన కొంత మందికి అర్హత వున్నా పథకాలు అందడం లేదని అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజలందరూ జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలవరం గ్రామ సర్పంచ్ సత్తెనపల్లి లక్ష్మి, ఎంపిటిసి వేముల చిన్న, వేంకటేశ్వరరావు, ఎంపిడిఓ దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ మొక్కలు నరికిన వ్యక్తుల పై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం : పామాయిల్ మొక్కలు నరికిన వ్యక్తులపై కేసు నమోదు చేసి నట్లుగా ఎస్ ఐ కె సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణా రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రావు శ్రీదర్ కు టి నరసాపురం మండలం మర్రిగూడెం గ్రామంలో సర్వే నెంబరు:586/2, 587/6 లో వ్యవసాయ భూమి వుంది. మర్రిగూడెం గ్రామానికి చెందిన పూనెం కళ్యాణ్, పూనెం బాబురావు, తుట్టి నాగేశ్వరరావు కొంతమంది మొత్తం 15 మంది మూడు ట్రాక్టర్లతో రావు శ్రీధర్ వ్యవసాయ భూమిలోనికి అక్రమంగా ప్రవేశించి 50 పామాయిల్ మొక్కలు నరికి, ఆభూమిని దున్ని ప్రత్తి గింజలు నాటినట్లు శ్రీధర్ ఫిర్యాదుతో బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర - పెనుమంట్ర : ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మార్టేరు నాలుగు రోడ్ల జంక్షన్లో ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాల నియంత్రణకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఈ నిబంధన పాటించాలని అన్నారు. లేనిపక్షంలో ఏవీఐ యాక్టు ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో వెళ్లడం, వంటి వాటిని నియంత్రించగలిగితే రోడ్డు ప్రమాదాలు జరగవని ఆయన అన్నారు. ఆయనతోపాటు పెనుమంట్ర పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

కరాటేలో శ్రీచైతన్య విద్యార్థులకు బహుమతుల వెల్లువ

విశాలాంధ్ర -ఏలూరు : ఏపీ స్టేట్ లెవెల్ కరాటే టోర్నమెంట్- నరసాపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. సుమారు 500 పైగా పాల్గొన్న ఈ పోటీలలో తమ విద్యార్థులు కుమితే, కట్టా విభాగాలలో పలువురు ప్రథమ, ద్వితీయ,కన్సోలేషన్ బహుమతులు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు బి. శివకుమారి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల రీజనల్ ఇంచార్జ్ ఎస్ .పార్థసారథి, జోనల్ ఎకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్. ఉదయభాస్కర్, ఎకడమిక్ డీన్ జాల సంజీవ్ కుమార్, మరి ఇంచార్జ్ నరీనా విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను,కరాటే మాస్టర్ శ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరం మండలంలో జరుగుతున్న అభి వృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎంపీడీవో కే వెంకటలక్ష్మి ని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎంపీడీవోతో అభివృద్ధి పనులకు సంబం ధించి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటుగా మరికొన్ని అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర - కాళ్ళ: ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. కాళ్ల మండలంలో బుధవారం ఆమె పర్యటించారు. దీనిలో భాగంగా కోపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన కోపల్లె హైస్కూల్ శిథిలావస్థకు చేరడంతో డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు ద్వారా గ్రామపెద్దలు, జడ్పిటిసి పచ్చిగోళ్ళ సోమేశ్వర రావులు జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహా రాజుతో కలిసి ఆమె పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని, ఉపాధ్యాయులు చదువు ఎలా చెబుతున్నారని, ఏదైనా సమస్యలు ఉన్నాయా.? అంటూ విద్యార్థుల్ని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను, టాయిలెట్స్ మెయింటినెన్స్ ఎలా ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంను ఆమె స్వయంగా తిని రుచి చూశారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ముందుగా పెదఅమీరం గ్రామంలో ఉన్న పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో జడ్పిటిసిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరిందని తన దృష్టికి తీసుకురావడంతో పాఠశాలను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. పాఠశాల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే నాడు నేడు పథకంలో భాగంగా సుమారు రూ. 60 లక్షలతో కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదుల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఆనం తరం డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు మాట్లాడుతూ ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న కోపల్లె హైస్కూల్ పునర్నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్మన్ సహకరిస్తానని చెప్పటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ, ఆకివీడు, ఉండి జెడ్పిటిసిలు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, వేగేశ్న వెంకటరాజు, రణస్థుల మహంకాళి, ఎంపీపీ పెన్మెత్స విశ్వనాథరాజు, వైసీపీ మండల అధ్యక్షుడు గణేశ్న రాంబాబు, కలవపూడి సొసైటీ అధ్యక్షుడు పెన్మెత్స ప్రసాదరాజు, గోళ్ళ వెంకట సత్యనారాయణ, సాగిరాజు హరివర్మ, వీరమల్లు బోసు, దంతులూరి కోటేశ్వరరాజు, వీరమల్లు గంగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

28.3 కేజీల గంజాయి పట్టివేత

10 మంది అరెస్ట్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: అక్రమంగా తరలిస్తున్న 28.3 గంజాయిని స్వాధీనం చేసుకుని పదిమంది మిత్రులను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి ధనుంజయుడు బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. డిఎస్పి తెలిపిన వివరాల ప్రకారం తమకు అందిన సమాచారం మేరకు పట్టణం సీఐ పి.రాజేష్, ఎస్ఐ ఎం.జయబాబు పట్టణంలోని మార్కండేపురం శివారులో దాడులు నిర్వహించారన్నారు. ఈ దాడుల్లో గంజాయి సేవిస్తున్న 10మంది వ్యక్తులను గుర్తించామన్నారు. వీరిని అదుపులోకి తీసుకుని తనిఖీచేయగా, వీరి వద్ద సుమారు 28.3 కేజీల గంజాయి గుర్తించామన్నారు. దీంతో గంజాయిని, 7 సెల్‌ఫోన్‌లను, రూ. 2500 నగదును స్వాధీనంచేసుకుని 10మందిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. గంజాయి విలువ సుమారు రూ. 14వేల 1,00 ఉంటుందన్నారు. ఈ దాడుల్లో ఏఎస్ ఐ ఎన్వీ సంపత్‌కుమార్, కె.గంగాధరరావు, హెచ్‌సీ ఎన్.రాజేంద్రప్రసాద్, పీసీలు కె.సత్యనారాయణ, ఎన్.రమేష్, సీహెచ్ సత్యనారాయణ, కె.మణికుమార్, ఎస్‌కే షాజహాన్, ఎం.సతీష్, జి.సుజన్‌కుమార్, హెూంగార్డ్ వైఎస్ఆర్‌వీ ప్రసాద్, వి.బాలస్వామిలు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో ద్వారా ప్రజలకు మేలు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశపెట్టిన భవిష్యత్ గ్యారెంటీ మేనిఫెస్టో ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొయ్యలగూడెం మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్ పేర్కొన్నారు. మండలంలో కన్నాపురం గ్రామంలోబుధవారం భవిష్యత్ గ్యారెంటీపథకంలో భాగంగా మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని ఇంటింటికి, దుకాణాలకు వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టబోయే పథకాలను వివరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మ గంటలయ్య,ఎంపీటీసీ సభ్యులు కాగితాల గణపతి, షేక్ సయ్యద్ బాజీ, చాపల చినబాబు, కుంజా సుభాషిని, వినోద్ కుమార్,ఆకుల అరుణ, పెండ్యాల రమాదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోసారి వ్యాఖ్యలు చేస్తే వైసీపీ ఆగ్రహం చవిచూస్తావు

విశాలాంధ్ర - పాలకొల్లు: చింతకాయల అయ్యన్నపాత్రుడు తన భాష మార్చుకోకుంటే ప్రజల నుండి భంగపాటు తప్పదని, మరోసారి ఈ విధమైన వ్యాఖ్యలు చేస్తే వైసిపి ఆగ్రహం చవిచూస్తావని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాసరావు హెచ్చరించారు. బుధవారం పాలకొల్లు వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల పాలకొల్లులో టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారనీ, ఈ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు దిగజారి ముఖ్యమంత్రి జగన్ పై దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటువంటి దుర్భాషలాడే రాజకీయం మానుకోవాలని, లేకుంటే జీవితంలో ఇబ్బంది పడతావంటూ అయ్యన్నపాత్రుడిని హెచ్చరించారు. సీనియర్ వైసీపీ నాయకులు గుణ్ణం నాగబాబు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వానికి నాయకులకు అధికారంలోకి వచ్చే గ్యారెంటీ లేదని, పాలకొల్లులో నాలుగు మొక్కలు నాటి టిడ్కోకు రంగులు వేస్తే అది అభివృద్ధి కాదని స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలుసుకోవాలని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 351 వేల కోట్లుఅవినీతి చేశారని, మీరు అధికారంలోకి వస్తే ఏం అభివృద్ధి చేస్తారో ప్రకటించాలని గుణ్ణం నాగబాబు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు, జిన్నూరు సొసైటీ అధ్యక్షుడు డిటీడిసి బాబు తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర -ముసునూరు : జ్వరం వచ్చినవెంటనే డెంగీ వ్యాధి నిర్ధారణ పరిక్షలు చేయించుకోవాలని రమణక్కపేట పిహెచ్‌సి వైద్యులు కరిముల్లా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో పిహెచ్‌సి వైద్యులు కరిముల్లా ,నూజివీడు డివిజన్ సబ్ యూనిట్ అధికారి యం.యలమంద ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ మాసోత్సవం పై ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కరిముల్లా మాట్లాడుతూ వర్షాకాలంలో జ్వరం భారిన పడకుండా వుండేందుగాను ముందుస్తూ జాగ్రత్త చర్యలగా తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో వర్షం నీరునిల్వ లేకుండా చూసుకోవాలని,అలాగే మంచినీరు కలుషితం లేకుండా చూసుకోవాలని ,గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామస్థులకు వాడే మంచినీరు వాటర్ ట్యాంక్‌లలో బ్లీచింగ్ చల్లుకోవాలని,పలు సలహాలు,సూచనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,రాణీ,అమరావతి ,ఆశాలు,అంగన్‌వాడి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి ఎంఈఓ1గా బాలామణి

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలానికి ఎంఈఓ1 గా వేగేశ్వరపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చింతాడ బాలామణి నియమితులయ్యారు. ఈ మేరకు కాకినాడ ప్రాంతీయ సంచాలకుల నుండి నియామక పత్రం అందుకున్న బాలామణి బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. జూన్ 8న ఇదే మండలానికి వచ్చిన వై సత్యనారాయణ జులై 2న జరిగిన బదిలీల్లో నల్లజర్లకు బదిలీ అయ్యారు. జూన్ 3నుండి జులై 18 వరకు ఎం ఈ ఓ 1 పోస్టు ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ నెల జీతాలు వస్తాయో రావో అని ఉపాధ్యాయులు సందిగ్ధంలో ఉండగా ఇప్పుడు ఎంఈఓ1ను నియమించటంతో ఉపాధ్యాయులకు ఊరట కలిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఒకటవ మండల విద్యాధికారి బాలామణికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు దున్నా దుర్గారావు స్వాగతం తెలియపలికారు. ఈ కార్యక్రమం లో ఏపీటీఎఫ్ మండల శాఖ ఉపాధ్యక్షులు వై శంకరం, ఎం జయబాబు, వేగేశ్వరపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పి సుభాషిణి, సంధ్య, భరత్, పృథ్వి , రామ చల్లయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే సహించం

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అవకతవకలు జరిగాయని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనవసర ఆరోపణలు చేస్తూ అవాకులు చవాకులు పేలుతున్నారని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆసుపత్రి పర్యవేక్షణ కమిటీ మొత్తం వివరాలను వెల్లడిస్తామని చెప్పినప్పటికీ బాధ్యతగా వచ్చి చూడవలసింది పోయి రోడ్డుకెక్కి రచ్చ రచ్చ చేయడం సబబు కాదంటూ రాంబాబు ధ్వజ మెత్తారు. ఇకపై నీతి నిజాయితీపరుడైన ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పై ఎటువంటి నిరాధార ఆరోపణలు చేసిన సహించేది లేదని రాంబాబు మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని హెచ్చరించారు. ఢీ అంటే ఢీ అనడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నామని రాంబాబు టిడిపి కి గట్టి సవాల్ విసిరారు. దమ్ముంటే వచ్చి విరాళాల వివరాలు చూసుకోవా లన్నారు. వివరాలు చూపిస్తామంటే తోకముడిసి జారుకున్నారని సత్తి రామకృష్ణారెడ్డి వ్యంగ్యంగా అన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - రావులపాలెం : పెరాలసిస్‌తో బాధపడుతున్న రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామం పితాని వారి పాలెంకు చెందిన గుబ్బల వెంకట సత్యంను ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించి రూ.5000లు, అనారోగ్యంతో బాధపడుతున్న కుడుపూడి శ్రీనును పరామర్శించి రూ.5,000లు, గుత్తుల వెంకన్నను పరామర్శించి రూ.3,000లు, గుత్తులవారి పాలెంకు చెందిన పితాని జయశ్రీని పరామర్శించి రూ.5000లు ఆర్థిక సహాయం అందచేశారు.

ఎస్ఈబి దాడులు

యానాం మద్యం పట్టివేత

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా ఆదేశాల మేరకు బుధవారం కొత్తపేట ఎస్ఈబి స్టేషన్ పరిధిలో వచ్చిన సమాచారం మేరకు, ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో కొత్తపేట ఎస్ఈబి పోలీసులు, అమలాపురం టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసి దాడులు చేసి గ్రామానికి చెందిన కండవల్లి గనిరాజు అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతనికి యానాం మద్యం సరఫరా చేసే, పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండ మండలం చినమల్లం గ్రామానికి చెందిన గుదాల చంద్ర శేఖర్ స్వామి అనే వ్యక్తికి చెందిన ఒక స్విఫ్ట్ కారును, 500 యానాం మద్యం సీసాలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే, చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని అవసరమైతే పిడి యాక్ట్ ప్రయోగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ యానాం మద్యం కేస్ పట్టుకున్న కొత్తపేట ఎస్ఈబి సిఐ, మద్దాల శ్రీనివాస్‌ని, డిటిఎఫ్ సిఐ కె వీరబాబుని మరియు సిబ్బందిని అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాషా అభినందించారు.

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి మేలు

విశాలాంధ్ర - కిర్లంపూడి : కిర్లంపూడి మండలం రామకృష్ణాపురం సచివాలయం ఆవరణలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం కిర్లంపూడి ఎంపీపీ తోట రవి ఆధ్వర్యంలో జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో అన్ని విధాలుగా ప్రజలకు సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అర్హత ఉన్న ఏ లబ్ధిదారులకైనా ప్రభుత్వ పథకాలు అందకపోతే జగనన్న సురక్ష కార్యక్రమం దృష్టికి తీసుకువస్తే అర్హత ఉన్న వాళ్ళందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని సందర్భంగా తోట రవి అన్నారు. కిర్లంపూడి ఎంపీడీవో బడే రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఏ గ్రామంలో పనులు ఆ గ్రామంలోనే జరిగే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి జడ్పిటిసి తోట గాంధీ, డిప్యూటీ తహసీల్దార్ ఎం శ్రీనివాస్ , సర్పంచ్ కంటా సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ దమన కాండకు నిరసనగా శాంతి ర్యాలీలు

విశాలాంధ్ర - సామర్లకోట : మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా క్రైస్తవుల పైనా, క్రైస్తవ దేవాలయాల పైనా జరుగుతున్న దాడులు, దమనకాండలను వ్యతిరేకిస్తూ ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసీసీ) ఆధ్వర్యంలో బుధవారం శాంతి నిరసన ర్యాలీలు నిర్వహించారు. సామర్లకోట, పెద్దాపురం పట్టణాలలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమాల్లో ఆర్డీవో సీతా రామారావు, సామర్లకోట డిప్యూటీ తహసీల్దార్ ఆర్. శ్రీనివాసరావులకు వినతి పత్రాలు అందజేశారు. ఇటీవల కొద్ది కాలంగా మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవ ప్రజలను దారుణ హింసలకు గురి చేస్తూ క్రైస్తవ చర్చిలపై జరుగుతున్న దాడులను ఆపాలనీ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు టీ బ్లెస్సింగ్, ఆర్ లాజరస్, వి జాన్, ఎంఏ జేమ్స్, పి ఆనంద్ బాబు, ఏఐసిసి నాయకులు, ప్రజా పెద్దాపురం నియోజకవర్గ వైసిపి మైనార్టీ అధ్యక్షులు మడికి సోనియ, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యా యులు ఎండివి ప్రసాద్, సూర్య కుమారి, రూత్ ప్రశాంతి, షర్మిల, మాధవి లాజరస్ పట్టణంలో యవనస్తులు, సామర్లకోట మండల పాస్టర్లు, ముస్లిం అంజుమన్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, షాహి జామియా మసీదు నాయకులు, క్రైస్తవ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు

విశాలాంధ్ర - మండపేట : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బస్సు సౌకర్యార్థం ఉచితంగా బస్సు పాస్ లు అందిస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి తెలిపారు. మండపేట పట్టణ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను చైర్ పర్సన్ దుర్గారాణి బుధవారం సందర్శించారు. విద్యార్థుల కనీస రుసుముతో 200 మంది విద్యార్థులకు బస్సు పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు మందేశ్వరరావు, ఆర్ నాగ కుమార్, పాఠశాల సిబ్బంది, రామచంద్రపురం ఆర్టీసీ డిపో ఉద్యోగులు కుమార్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలో వసంతవాడ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి కీ.శే. డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి హయాంలో నిర్మించిన డాక్టర్ చిర్ల సోమసుందర రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటసీ బోనం సాయిబాబా, గాదిరాజు రామకృష్ణంరాజు సర్పంచ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బంగారు కొండ లబ్ధిదారులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - సీతానగరం: బంగారు కొండ పథకం లబ్ధిదారులకు కిట్లు పంపిణీ చేసిన అంగన్వాడి పర్యవేక్షకులు. మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు కొండ పథకం క్రింద మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 54 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే. ఆ లబ్ధిదారులు అయినా పిల్లలకు పోషకాహారం అందించడం కోసం బుధవారం వారికి బంగారు కొండ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో కందిపప్పు, పెసరపప్పు, వేరుశెనగ చిక్కీలు, రాగి పిండి, బెల్లం మొదలగు పోషక విలువలు కలిగిన పదార్థాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

మాస్టారు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - కరప : వడ్డీ వెంకటేశ్వరరావు మాస్టారు సేవలు మరువలేనని ఎంఈఓ కేబి కృష్ణ వేణి తెలిపారు. కరప నక్క వారి పేట మండల ప్రాథమిక పాఠశాల నందు నెడ్కాప్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి వీర రాఘవులు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీణాదరి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఎంఈఓ కృష్ణవేణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెడ్కాఫ్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి రాఘవులు మాట్లాడుతూ వడ్డీ వెంకటేశ్వరరావు మాస్టారు తమ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో పోటీగా విద్యాబోధన చేసి వారి ఉన్నతికి కృషి చేశారన్నారు. నక్కవారిపేట స్కూల్లో అపరిష్కృతంగా ఉన్న పనులను వేగవంతం చేయడంలో వడ్డీ వెంకటేశ్వరరావు తనదైన ముద్ర వేశారన్నారు. మ్యాథ్స్‌లో మెగాస్టార్‌గా సైన్స్‌లో సూపర్ స్టార్‌గా ఆయన బోధన అద్భుతమని కొనియాడారు. వడ్డీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నక్కవారిపేట స్కూల్లో సుమారు ఏడున్నర సంవత్సరాల పని చేశానని ఇక్కడ పనిచేసిన నంతకాలం గ్రామవాసులు, పిల్లల తల్లిదండ్రులు నన్ను ఎంతో అభిమానించి ఆదరించారని కరపతో ఉన్న రుణానుబంధం ఎప్పటికీ మర్చిపోలే నిది అన్నారు. అనంతరం వెంకటేశ్వరరావు మాస్టారుకు డైరెక్టర్ విజయలక్ష్మి రాఘవులు, ఎంఈఓ కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 పి సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీణాదరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మర్రి స్వర్ణకుమారి, టీచర్ దేగల లక్ష్మి, సిఐటియు మండలనాయకులు బుద్దాల రాంప్రసాద్, యుటిఎఫ్ జనరల్ సెక్రెటరీ రమణ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రతిపక్ష నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పిలుపునిచ్చారు. దేవరపల్లి మండలం ఎర్నగూడెం జగనన్న సురక్ష సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు సమపాళ్లలో అమలుపరిచి దేశంలోనే జగన్మోహన్ రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధన రావు, దేవరపల్లి దుర్గారావు, సర్పంచి బొంత భరత్ బాబు, వాలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెరవలి మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పెరవలి :ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందేలా ప్రతీఒక్కరు పనిచేయాలని ఎంపీపీ కార్చెర్ల సీతారామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో వివిధ శాఖల ద్వారా జరుగు తున్న ప్రభుత్వ పథకాలపై అధికారులు వివరించారు. యంపిపి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరువుగా ఉండి వారికి అందాల్సిన అన్ని పథకాలు అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాపతినిధులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా దొమ్మేరు శాఖ ఆధ్వర్యంలో రైతు మహాసభ

విశాలాంధ్ర-కొవ్వూరు రూరల్: బ్యాంక్ ఆఫ్ బరోడా దొమ్మేరు శాఖ ఆధర్యంలో రైతు మహాసదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎస్.రాజీవు కృష్ణ, ప్రభుత్వ సలహాదారు ఎన్‌జేజేశ్వరరావు, డిప్యూటీ జోనల్ మేనేజర్లు హాజరయ్యారు. ఈ సదస్సులో బ్యాంకు వారు రైతుల యొక్క విశిష్టతను కొనియాడారు. బ్యాంకులో రైతుల కోసం ఉన్న పథకాలను వివరించారు. బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ నెలను రైతు మాసోత్సవంగా ప్రకటించి వ్యవసాయ రుణాలను ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు మాసోత్సవం మంజూరు చేసిన రుణాల శాంక్షన్ ఉత్తర్వులను లబ్ధిదారులకు ముఖ్యఅతిథి రాజీవ్ కృష్ణ చేతుల మీదుగా అందజేసారు. ఈ సదస్సులో దొమ్మేరు, పశివేదల, వాడపల్లి, అన్నదేవరపేట, మేనేజర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.